

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 345 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 16, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



సమస్యల నుడిగుండంలో.. స్వతంత్ర్య భారతదేశం!

స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా దేశంలో సామాన్య ప్రజల సమస్యలకు మాత్రం పరిష్కారం లభించడం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలు బలోపేతం కావాల్సిన చోట అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం పెరిగిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు సంపన్నులు మరింత సంపదను కూడబెట్టుకుంటుంటే మరోవైపు పేదలు కనీస అవసరాలు తీర్చుకోలేక సతమతమవుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలు, పెరుగుతున్న అప్పులు, ఆర్థిక అసమానతలు దేశ భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన వ్యవస్థల్లో అవినీతి వేళ్లూనుకుంటోందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల భద్రత, నిరుద్యోగం, రైతుల సమస్యలు, విద్యా వ్యవస్థలో లోపాలు పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయని విమర్శించారు. ఎన్నికల విధానం, ఓటర్ల జాబితాల సవరణ, ప్రభుత్వ సంస్థల పనితీరుపైనా ప్రజల్లో అనేక సందేహాలు నెలకొన్నాయని పేర్కొన్నారు. మతం పేరుతో విభజనలు సృష్టిస్తూ ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన బాధ్యత పాలకులతో పాటు పౌర సమాజంపై కూడా ఉందని గుర్తుచేశారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం యువత, విద్యార్థులు, మేధావులు ప్రశ్నిస్తూ పోరాడినప్పుడే దేశంలో నిజమైన ప్రజాస్వామ్య పాలన సాధ్యమవుతుందని బరిగెల శివ పిలుపునిచ్చారు. - హైరాబ్(జై భీమ్ డెస్క్)

వివరాలు 2లో

దేశాన్ని సమస్యల వలయంలో నెట్టివేసి దర్జాగా తిరుగుతున్నారు

సంపాదించేవాడు సంపాదిస్తున్నాడు

పోరాడే వాడు పోరాడుతున్నాడు

మోసాలు చేసేవాడు మోసాలు చేస్తున్నాడు

ప్రభుత్వ వ్యవస్థలను అమ్ముకునేవాడు అమ్మేసుకుంటున్నారు

దేశంలో అప్పుల ఊబిని అభివృద్ధి అంటున్నారు

పేదవాడు బుక్కెడు బువ్వ తినకుండా చేస్తున్నారు

మతం పేరున మొరుదోపుపనులు చేస్తున్నారు

దేశ పాలకులది మొద్దు బారిన పాలన

దేశంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమార్కుల జాబితా

చిన్న పెద్ద తేడా ఏం లేదు పైస సంపాదనకు మరరుగడం ఒక్కటే శరణ్యంలాగా భావిస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..


కేంద్ర బృందానికి వివరించిన చంద్రబాబు

కేంద్ర బృందంతో వర్చువల్‌గా సమావేశమైన సీఎం చంద్రబాబు

రాష్ట్రానికి తక్షణ తుపాను సాయం అందించాలని విజ్ఞప్తి

నాలుగు జిల్లాల్లోని 60 ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం

క్షేత్రస్థాయిలో నష్టం తీవ్రంగా ఉందని తెలిపిన కేంద్ర అధికారులు



2



ప్రధాని మోదీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్రంలో కరవు నివారణ చర్యల కోసం రూ.30 వేల కోట్ల ప్యాకేజీ ఇవ్వాలని విజ్ఞప్తి

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నమోదైన 17 శాతం లోటు వర్షపాతంపై ప్రధానికి వివరణ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా క్రీడలకు ప్రధానికి ఆహ్వానం

భారీగా తగ్గిన పసిడి.. 10 గ్రాముల ధర రూ.1.36 లక్షలకు డౌన్

వివరాలు 2లో



మందల లక్ష్మి ఆనంద్ 50వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ బరిగెల శివ

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా వేడుకలు.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

2

విద్యా "వ్యాపారం" వికృత బుద్ధి

కేయూ ఎక్సమ్ బ్రాంచ్ లో ఏం జరుగుతుంది.

ఎగ్జామ్ బ్రాంచ్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలంటున్న మేధావులు.. కేయూలో అక్రమార్కులదే హవా.

ఫలితాలను విడుదల చేయకుండా అట్టహాసంగా కాన్వకేషన్ పండుగ ఏంటి.

గోల్డ్ మెడల్స్ నిర్ణయం వెనకాల చక్రం తిప్పుతున్న అజ్ఞాత శక్తి ఎవరు.

ఎగ్జామ్ బ్రాంచ్ వెబ్సైట్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

రహస్య సమాచారాన్ని ఏజెన్సీలకు కట్టబెట్టడం ఎంత మోసం.

మూల్యాంకణ అక్రమాలపై విచారణ జరిగేనా .

ఎగ్జామ్ బ్రాంచ్ నిధులను వ్యక్తిగతనికి వాడుకున్నది ఎవరు.!.....

వీసీ కనుసందుల్లో నడుస్తున్న అక్రమ దందా....



2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ప్రధాని మోదీతో భేటీ అయిన రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్రంలో కరవు నివారణ చర్యల కోసం రూ.30 వేల కోట్ల ప్యాకేజీ ఇవ్వాలని విజ్ఞప్తి

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో నమోదైన 17 శాతం లోటు వర్షపాతంపై ప్రధానికి వివరణ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, ఖేలో ఇండియా క్రీడలకు ప్రధానికి ఆహ్వానం



ఢిల్లీ, జై భీమ్ న్యూస్

ఢిల్లీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపటి క్రితం సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ, కరవు పరిస్థితులను అధిగమించడానికి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే రూ.30 వేల కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్యాకేజీ రూపంలో అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ భేటీలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ కూడా ఈ సమావేశంలో ఉన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తీవ్రంగా పడిపోయిన తీరును ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు రాష్ట్రంలో సుమారు 17 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు వివరించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను 31 జిల్లాల్లోని 365 మండలాలను ఇప్పటికే కరువు ప్రాంతాలుగా ప్రకటించిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రధానికి తెలియజేశారు. ఇందులో 111 మండలాలు తీవ్ర కరవు బారిన పడగా, 254 మండలాలు మధ్యస్థాయి కరవును ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా ఖరీఫ్ సీజన్ సాగు విస్తీర్ణం 139.28 లక్షల ఎకరాల నుంచి 126.06 లక్షల ఎకరాలకు తగ్గిపోయిందని వివరించారు. కరవు సహాయక చర్యలతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, నిధుల కేటాయింపులపై కూడా చర్చించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'తో పాటు 'ఖేలో ఇండియా' క్రీడల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధాని మోదీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..

కేంద్ర బృందానికి వివరించిన చంద్రబాబు

కేంద్ర బృందంతో వర్చువల్‌గా సమావేశమైన సీఎం చంద్రబాబు

రాష్ట్రానికి తక్షణ తుపాను సాయం అందించాలని విజ్ఞప్తి

నాలుగు జిల్లాల్లోని 60 ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం

క్షేత్రస్థాయిలో నష్టం తీవ్రంగా ఉందని తెలిపిన కేంద్ర అధికారులు

విజయవాడ, జై భీమ్ న్యూస్

మురసు తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందంతో ఆదివారం ఆయన వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించింది. వరుస తుపాన్లు, ఎల్ నినో ప్రభావం వల్ల రైతాంగంతో పాటు పలు కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి తెలిపారు. తీర ప్రాంతంలో భవిష్యత్తులో తుపాన్లను తట్టుకునేలా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి త్వరగా సమగ్ర నివేదిక సమర్పించి, తక్షణ సాయం అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించింది. ఆకస్మిక వరదల కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ స్తంభాలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. అయితే, ప్రభుత్వం ముందస్తుగా కాలువలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల నష్టం తీవ్రత చాలావరకు తగ్గిందని పేర్కొంది. అర్నబ్ తుపానుతో పోలిస్తే మురసు తీవ్రత వల్ల తూర్పుగోదావరి జిల్లాలో 80 శాతం, ఏలూరు జిల్లాలో 90 శాతం వరకు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపింది. మామిడి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని వివరించింది. పత్తి రైతులకు బీమా ప్రీమియం ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది బీమా చేసుకోలేకపోయారని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అధిక పరిహారం ఇచ్చేలా చూడాలని సూచించింది. బాధితులకు నెల రోజుల్లో మూడుసార్లు రేషన్ పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, గిరిజనులకు ప్రత్యేక సాయం అందించే అంశాలను ప్రభుత్వం పరిశీలించాలని పేర్కొంది. చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని బృందం రెండుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లోని సుమారు 60 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన చేసింది. చీరాల, బాపట్ల, పర్చూరు, చిలకలూరిపేట, సూరప్పగూడెం, నిడమర్రు తదితర ప్రాంతాల్లో పంట పొలాలు, కాలువలు, రోడ్లు, విద్యుత్ వ్యవస్థ, మత్స్యకారుల బోట్ల నష్టాన్ని నేరుగా పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక అంచనాల ప్రకారం మురసు తుపాను వల్ల రాష్ట్రంలో రూ.2,484 కోట్ల మేర ఆస్తి, పంట నష్టం జరిగింది. ఇందులో 1,385 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతినడంతో రూ.888 కోట్ల నష్టం వాటిల్లింది. వ్యవసాయ రంగంలో 1,43,617 హెక్టార్లలో పంటలు పాడైపోయి, 1,86,063 మంది రైతులకు రూ.875 కోట్ల మేర నష్టం సంభవించింది. ఉద్యాన రంగంలో 6,756 హెక్టార్లలో పంటలు దెబ్బతిని రూ.337 కోట్ల నష్టం వాటిల్లింది. విద్యుత్ రంగంలో 10,192 హెచ్‌టీ (11 కేవీ) స్తంభాలు, 6,442 ఎల్‌టీ స్తంభాలు, 1,448 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 3,859 ఇళ్లు ధ్వంసమయ్యాయి. సహాయక చర్యల కోసం ఇప్పటికే రూ.37 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం కేంద్ర బృందానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేసింది.

సమస్యల సుడిగుండంలో స్వతంత్ర్య భారతదేశం

దేశాన్ని సమస్యల వలయంలో నెట్టివేసి దర్జాగా తిరుగుతున్నారు

సంపాదించేవాడు సంపాదిస్తున్నాడు

పోరాడే వాడు పోరాడుతున్నాడు

మోసాలు చేసేవాడు మోసాలు చేస్తున్నాడు

ప్రభుత్వ వ్యవస్థలను అమ్ముకునేవాడు అమ్మేసుకుంటున్నారు

దేశంలో అప్పుల ఊబిని అభివృద్ధి అంటున్నారు

పేదవాడు బుక్కెడు బువ్వ తినకుండా చేస్తున్నారు

మతం పేరున మురుదోపుపనులు చేస్తున్నారు

దేశ పాలకులది మొద్దు బారిన పాలన

దేశంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమార్కుల జాబితా చిన్న పెద్ద తేడా ఏం లేదు పైస సంపాదనకు

మరురుగడం ఒక్కటే శరణ్యంలాగా భావిస్తున్నారు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

దేశంలో సమర్థవంతమైన పాలన లేనందున దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలు విస్తరించిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ అన్నారు. భారతదేశంలో అత్యంత అవినీతి ఉన్నటువంటి శాఖలు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారాలు జరుగుతున్నాయని అందులో భాగంగా రవాణా శాఖ (ఆర్టీవో) 21శాతం, పోలీస్ శాఖ 20 శాతం, ఆస్తి/ భూమి రిజిస్ట్రేషన్ శాఖ 16శాతం, ఆరోగ్య ఆసుపత్రి సేవలు 10శాతం, న్యాయవ్యవస్థ/ కోర్టులు 8 శాతం విద్యుత్ శాఖ, 8శాతం, ప్రజా పంపిణీ వ్యవస్థ(రేషన్) 7శాతం, పాఠశాల విద్యాశాఖ 6శాతం, నీటి సరఫరా శాఖ 6శాతం, బ్యాంకింగ్ సేవలు ఒక శాతం కన్నా తక్కువగా అవినీతిమయంలో నడుస్తున్నాయని వాపోయారు. ఇప్పటివరకు అనిల్ అంబానీ 53 బ్యాంకుల ద్వారా తీసుకున్న 49 వేల కోట్ల రూపాయలకు అప్పుకుగాను 450 కోట్లకే సెట్ అయిందని ఈ విధంగా బ్యాంకులో రుణాలు పొందుకుంటున్న జాతీయస్థాయి వ్యాపారస్తులు అంతర్జాతీయ స్థాయి వ్యాపారస్తులు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు పొందుకుంటూనే రుణాలు చెల్లించే క్రమంలో ప్రభుత్వాలతో సత్సంబంధాలను ఏర్పరచుకొని సయోధ్యను ఏర్పరచుకొని బ్యాంకుల రుణాలను ఎగ్గొడుతున్నారని అన్నారు. ఈ విధంగా ఆస్తుల దోపిడీని నిర్వహించుకోవడానికి పెద్ద పెద్ద వ్యాపారస్తులకు మాత్రమే అవకాశాలు లభిస్తున్నాయని వాటికి కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలకడం బాధాకరంగా ఉందన్నారు. మనీ లాండరింగ్ కు పాల్పడుతున్న పెద్ద పెద్ద వ్యాపారస్తులు వాళ్ళ అనుభవించాల్సిన శిక్షణ నుండి ప్రభుత్వాలు అండతో సునాయాసంగా తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. ఒకవైపు దేశంలో సుడిగుండం లాంటి అప్పులు పెరిగిపోతుంటే దేశపాలకులు వ్యాపారస్తులకు వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ దేశాన్ని తీవ్రమైన అప్పుల దరిద్రంలోనికి నెట్టివేస్తున్నారని నిలదీశారు.

ఎన్నికల విధానాన్ని ఏరి పారేయాలి..

దేశంలో 2023 నుండి ఇప్పటివరకు సుమారు 14 కోట్ల ఓటర్లను తొలగించారని ప్రస్తుతం వాళ్లంతా దేశంలోనే జీవిస్తున్నప్పుడు పక్క రాష్ట్రాలపై నిందలు వేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడం దేశంలో ఎన్నికల విధానం జరుగుతున్న పద్ధతి తీవ్రత స్థాయి విమర్శలకు దారి తీసింది అన్నారు. ఇప్పటివరకు జాతీయ ఎన్నికల విధానంపై సుప్రీంకోర్టులో నమోదు చేయబడిన కేసులకు సుప్రీం ధర్మాసనం పూర్తిస్థాయిలో విచారణ జరిపి జాతీయ ఎన్నికల కమిషన్ విధానంలో జరిగిన క్షేత్రస్థాయి తప్పులను దేశ ప్రజల ముందుకు తీసుకువచ్చి కారకులైన అధికారులను వాళ్లకు సహకరించిన ప్రభుత్వ పాలకులను కఠినంగా శిక్షించాల్సింది పోయి కేసుల విచారణలో కాలం గడుపుతుండడం దేశంలో సర్ ప్రక్రియ దాడులు విపరీతంగా పెంచి పోషిస్తున్నట్లుగా ఉందన్నారు. సర్ ప్రక్రియను అక్రమాల పద్ధతిలో అనదికార హోదాలో కొనసాగిస్తూ అధికారిక తప్పులకు పాల్పడడాన్ని న్యాయస్థానాలు కూడా సమర్థిస్తే దేశ భవిష్యత్తును నిర్మించేది ఎవరంటూ సూటిగా నిలదీశారు. కాల పరిధిలకు పరిమితమవుతున్న దేశ పాలకులకు సహకారంగా నిలుస్తున్న శాశ్వత వ్యవస్థలు దేశపాలకుల రూపంలో వాళ్లకు సహకరించడం వల్ల దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను దెబ్బ కొడుతున్నారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేశారు..

దేశ వ్యాప్తంగా దిన దినానికి ప్రజా సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వాటిని పరిష్కరించాల్సిన దేశపాలకులు తీవ్రస్థాయిలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం వల్ల దేశ ప్రజలు కటోరమైన కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. అసలు కైతే ప్రభుత్వాలు ఏర్పడేదే ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ వాళ్ల జీవితాలను మెరుగుపరచడం కోసమనే లోతైన విషయాన్ని మర్చిపోయి ఎన్నికల ముందు ఒకలాగా ఎన్నికలయ్యాక మరోలాగా ప్రవర్తిస్తూ దేశ ప్రజలను మరింత పేదరికంలోనికి నెట్టివేస్తున్నారని నిలదీశారు. ప్రజా బలంతో గాని ప్రజల విశ్వాసంతో గాని పట్టింపు లేని వారిగా దేశపాలకులు ముందుకు సాగుతున్నంత కాలం దేశ ప్రజల పరిస్థితి సమస్యల సుడిగుండం లాగా వాళ్ల చుట్టూ తిరుగుతూనే ఉంటాయంటూ గుర్తు చేశారు. పేద ప్రజలు నిత్యావసరాల కోసం కొనుగోలు చేసుకునే ప్రతి వస్తువుపై కేంద్ర ప్రభుత్వం విపరీతమైన రేట్లు పెంచడంతో ప్రజల బతుకులు బారమైపోయి జీవితాలను చాలిస్తున్నారని బాధ వ్యక్తం చేశారు. ప్రజలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని పూర్తిస్థాయిలో కోల్పోయిందని గుర్తుచేశారు.

ప్రభుత్వ సంస్థలను అమ్ముకుంటున్నారు.!

ప్రభుత్వానికి వేలకోట్ల ఆదాయాన్ని తెచ్చి పెడుతున్న ఐడిబిఐ బ్యాంకును కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం తీరని లోటన్నారు. ఎయిర్ ఇండియాను అమ్మేశారు. ఎన్ఐ ఎన్ఎల్ అమ్మేశారు. సిఈఎల్ అమ్మేశారు. ఓడరేవులను అమ్మేశారు. విమానాశ్రయాలను అమ్మేశారు. టెలికాం అమ్మేశారు. అడవి భూములను, ఎర్రగడ్డతోపాటు ఎన్నో గవర్నమెంట్ సంస్థలను కారణం లేకుండా అమ్మివేసి దేశాన్ని దివాలా తీసారని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు మేకిన్ ఇండియా విఫలమైందని మహిళా భద్రత పూర్తి స్థాయిలో విఫలమైందని,స్వచ్ఛభారత్ విఫలమైందని,ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు విఫలమైందని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం పూర్తిస్థాయిలో విఫలమైందని,నల్లధనాన్ని తీసుకువస్తామని ప్రకటించి పూర్తిస్థాయిలో విఫలమైనారని, ఉజ్వల యోజన విఫలమైనారని, నేషనల్ టెట్టింగ్ ఏజెన్సీ (వరుసగా పేపర్ లీకేజీలు) విఫలమైనరని, అగ్నిపత్ పథకం విఫలమైందని, మణిపూర్ ఘర్షణలను నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని,హండ్రెడ్ స్మార్ట్ సిటీల నిర్మాణం గంగానది శుద్ధికరణ గాలికి వదిలేసారని, మండిపడ్డారు. దేశంలో ఎలాంటి విపత్తు కాలాలు ఏర్పడిన కేంద్ర ప్రభుత్వానికి పట్టింపు లేకుండా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశాల టూర్లతో ఆనందంగా గడుపుతూ దేశ సంస్థలను అమ్ముకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పూర్తి స్థాయిలో విఫలం చేస్తూ దేశ పాలనను కొనసాగించడం తీరని బాధాకరమన్నారు.

ప్రజాస్వామ్య రక్షణ పోరాటాలతోనే సాధ్యం..

దేశంలో ఎక్కడ చూసినా అత్యంత భయంకరంగా మహిళలకు రక్షణ లేకుండా పోవడం ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి పట్టింపు లేదని దానివల్ల ప్రతి ఏటా లక్షలాది మంది మహిళలు మైనర్ బాలికలు రేకులకు గురవుతూ భయనాది భయంకరంగా చంపబడుతున్నారని వాటిని నియంత్రించాల్సిన కేంద్ర ప్రభుత్వం చట్టాల రూపంలో శిక్షిస్తామంటూ దేశ ప్రజలకు తెలియజేస్తూనే బిజెపికి సంబంధించిన నేతల నుండి మొదలుకొని నాయకుల నుండి మొదలుకొని సామాన్య కార్యకర్తల వరకు లెక్కలేనంతమంది మహిళ వేధింపుల కేసులలో మహిళలను చంపిన కేసులలో ఉన్నారని అలాంటివాళ్లు జీవిత ఖైదులు శిక్షలు పడిన పరేల్స్ పై బయట తిరుగుతూ దర్జాగా సుఖ సంతోషాలను అనుభవిస్తున్నారని మండిపడ్డారు. దేశంలోని ఒక వర్గం యువతను డ్రగ్స్ గంజాయి మతపానియాలకు మత ధర్మాలకు బానిసలు చేసి దేశాన్ని సర్వనాశనం చేసే ఫోటోలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశాన్ని భారత్ మాత అంటూ మహిళతో పోల్చిన అవినాభావ సంబంధాన్ని మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు రేప్ కేసులు లాంటివి దేశంలో మహిళా భద్రతకు రక్షణ లేకుండా చేస్తుందని దానివల్ల భారత్ మాత కన్నీరు పెడుతుంది అంటూ పేర్కొన్నారు. మరోవైపు దేశాన్ని విరుద్ధమైన పద్ధతిలో పరిపాలిస్తూ విచ్చలవిడి దుర్మార్గాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా నిలదీస్తూ ప్రభుత్వంపై పోరాటం చేయడానికి దేశ యువత కేంద్ర ప్రభుత్వంపై ఇంచుమించు యుద్ధం ప్రకటించే పోరాటాలు చేస్తున్నారని వాటివల్ల కేంద్ర ప్రభుత్వ పాలకులలో ఎన్నడూ లేని వణుకు పుడుతూ వాళ్ళు చేసిన అరాచకాలు అన్నిటిని తప్పిపుచ్చుకోవడం కోసం చట్టాలను సవరించుకుంటూ పూటగడుపుతున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన ఆస్తులు సంపాదించుకునే వాడు సంపాదన మోజులో పడి హీనమైన బ్రతుకులు బ్రతుకుతున్నారని అదేవిధంగా అక్రమాలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులు ఆత్మగౌరాన్ని చంపుకొని బ్రతుకుతున్నారని ప్రభుత్వ వ్యవస్థలో అధికారులుగా పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేసే క్రమంలో భాగంగా నిర్వీర్యం చేసే క్రమంలో భాగంగా మనస్సాక్షిని ఆత్మ గౌరవాన్ని చంపుకొని కక్ష సాధింపులకు పాల్పడుతున్న అధికార వర్గం 80 శాతానికి పైగా పెరిగిపోయారంటే నమ్మశక్యం కావడం లేదు అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కులో భాగంగా ప్రభుత్వాల మొండి వైఖరిని ప్రభుత్వాల అధికార దుర్వినియోగాన్ని ప్రశ్నిస్తూ నిలదీస్తూ పోరాటాలు చేస్తూ దేశాన్ని రక్షించుకోగలిగినప్పుడే స్వతంత్ర భారతదేశంలో సమస్యలు తగ్గిపోతాయని లేదంటే దేశపాలకుల అహంకార గర్వం ఆకాశానికి ఎక్కిపోయి దేశంలో ఉన్నాం అనే సంగతినే మర్చిపోయి పేద ప్రజల జీవితాలను పాడు చేస్తున్నారని, దేశంలో ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తున్న విద్యార్థి మేధావులే దేశ పునర్నిర్మాణంలో పునాదిరాళ్ల లాంటి వాళ్ళని దేశ భవిష్యత్తును దేశ నిర్మాణాన్ని కాపాడాల్సిన పాలకులు వాటిని నాశనం చేస్తూ నిర్వీర్యం చేస్తుంటే దేశ యువత వాటిని కాపాడుకోవడం కోసం జీవితాలను త్యాగం చేస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు.

భారీగా తగ్గిన పసిడి.. 10 గ్రాముల ధర రూ.1.36 లక్షలకు డౌన్

ఎంసీఎక్స్ మార్కెట్లో భారీగా క్షీణించిన పసిడి, వెండి ఫ్యూచర్స్ ధరలు

పది గ్రాముల బంగారం ఫ్యూచర్స్ ధర 4.1 శాతం తగ్గి రూ.1.36 లక్షలకు చేరిక

కేజీ వెండి ధర దాదాపు 5 శాతం నష్టంతో రూ.1.76 లక్షల వద్ద నమోదు

డాలర్ బలోపేతం, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు సంకేతాలతో మార్కెట్లపై ప్రభావం

ధరలు తగ్గుతున్నా రికార్డు స్థాయిలో బంగారం కొనుగోలు చేసిన సెంట్రల్ బ్యాంకులు

ఢిల్లీ, జై భీమ్ న్యూస్

దేశీయ కమోడిటీ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పతనమయ్యాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో ఈ వారం ముగిసే సమయానికి పసిడి, వెండి ఫ్యూచర్స్ కాంట్రాక్టులు తీవ్ర నష్టాలను నమోదు చేశాయి. అమెరికా ట్రెజరీ బాండ్ ఈల్డ్స్ పెరగడం, డాలర్ బలపడటం, రానున్న రోజుల్లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మరింత పెంచవచ్చనే సంకేతాలు మార్కెట్‌ను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఎంసీఎక్స్‌లో డిసెంబర్ డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 4.10 శాతం (రూ.5,847) క్షీణించి 10 గ్రాములకు రూ.1.36 లక్షల వద్ద స్థిరపడింది. అలాగే వెండి ఫ్యూచర్స్ దాదాపు 5 శాతం (రూ.8,791) తగ్గి కేజీ సుమారు రూ.1.76 లక్షలకు చేరింది. ఇవి ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్ ధరలు మాత్రమేనని, రిటైల్ ఆభరణాల ధరల్లో వ్యత్యాసం ఉంటుందని నిపుణులు స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ కామెక్స్ (జశీఎవఇ)లోనూ బంగారం ఔన్సుకు 3,886.30 డాలర్లకు, వెండి 49.12 డాలర్లకు పడిపోయాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి డిసెంబర్‌లో మరోసారి వడ్డీ రేట్ల పెంపు అవసరమని సంకేతాలు ఇవ్వడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. మరోవైపు భారత్‌లో అక్టోబర్ రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్బీఐ పరిమితిని దాటి 6.09 శాతానికి చేరడం, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు చమురు సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉండటం మార్కెట్లలో అనిశ్చితిని పెంచుతున్నాయి. అయితే దీర్ఘకాలికంగా పసిడికి డిమాండ్ కొనసాగుతోంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వివరాల ప్రకారం, 2026 మూడో త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు 321 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా దేశీయంగా డిమాండ్ ఉండే అవకాశం ఉన్నప్పటికీ, అధిక ధరల వల్ల అమ్మకాల పరిమాణంపై ప్రభావం పడొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, డాలర్-రూపాయి కదలికల నేపథ్యంలో రాబోయే రోజుల్లోనూ బంగారం ధరల్లో ఒడిదొడుకులు కొనసాగే అవకాశం ఉంది.

మందల లక్ష్మి ఆనంద్ 50వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ బరిగెల శివ

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా వేడుకలు.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

హైద్రాబాద్, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



మల్కాజిగిరిలోని పీవీఎన్ కాలనీ దేవి గార్డెన్‌లో ఆదివారం మందల ఆనంద్ సతీమణి మందల లక్ష్మి ఆనంద్ 50వ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు, ప్రముఖుల సమక్షంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి గార్డెన్‌లో పండుగ వాతావరణం నెలకొనగా, ఆహ్వానితుల రాకతో వేడుకలు సందడిగా సాగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం, ఆత్మీయుల పలకరింపులు, జన్మదిన శుభాకాంక్షలతో కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ శుభసందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకలకు జై భీమ్ టీవీ ఫౌండర్ అండ్ చైర్మన్, ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ బరిగెల శివ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మందల లక్ష్మి ఆనంద్‌ను ఆప్యాయంగా పలకరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె జీవితంలో మరిన్ని సంతోషకరమైన రోజులు రావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రశాంతతతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. 50వ జన్మదినం జీవితంలో ఒక ప్రత్యేకమైన మైలురాయి అని, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల మధ్య ఇలాంటి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కుటుంబ బంధాలు, ఆప్యాయతలు, స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ వేడుకల్లో ఎస్.ఎస్. రాజు, గుండ్ల శ్రీనివాస్ మహారాజ్, రాజేష్ మహారాజ్ తదితర ప్రముఖులు పాల్గొని మందల లక్ష్మి ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి తమ అభినందనలు తెలిపారు. ఆత్మీయుల పలకరింపులు, శుభాకాంక్షలు, ప్రత్యేక విందు కార్యక్రమంతో మందల లక్ష్మి ఆనంద్ 50వ జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ వేడుకలు కుటుంబ సభ్యులతో పాటు హాజరైన అతిథులకు సంతోషకరమైన మధురానుభూతిని మిగిల్చాయి.

మల్లారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

నూతన గ్రామ పంచాయతీ, వీవో భవనాలు ప్రారంభం చేయూత పింఛన్ల పంపిణీ

హసన్‌పర్తి, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)





హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కుడా చైర్మన్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సంఘాల వీవో భవనాలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మల్లారెడ్డిపల్లిలో నూతన భవనాల ప్రారంభం గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బడుగు బలహీన వర్గాలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన లక్ష్యమన్నారు. గ్రామ పంచాయతీ భవనం ద్వారా ప్రజలకు పరిపాలనా సేవలు మరింత చేరువవుతాయని, వీవో భవనం మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, సీఎం రిలీఫ్ ఫండ్, చేయూత పింఛన్లు వంటి పథకాలతో ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. మల్లారెడ్డిపల్లి గ్రామానికి మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజు కృష్ణవేణి యుగేందర్ యాదవ్, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల కళా ప్రతిభకు ఓరుగల్లు వేదిక.. ఘనంగా చిల్డ్రన్స్ అవార్డ్స్-2026

ఈగ మల్లేశం చేతుల మీదుగా చిన్నారులకు పురస్కారాల ప్రదానం

హన్మకొండ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)





ఓరుగల్లు గడ్డపై చిన్నారుల కళా ప్రతిభ వెల్లివిరిసింది. చాచా నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డ్స్-2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ కళారూపాల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఓరుగల్లు చిల్డ్రన్స్ అవార్డ్స్-2026 పురస్కారాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఈగ మల్లేశం మాట్లాడుతూ చరిత్ర, కళలకు పుట్టినిల్లయిన ఓరుగల్లు గడ్డపై చిన్నారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేశాయని అన్నారు. ప్రతి చిన్నారిలోనూ ఒక అద్భుతమైన కళాకారుడు దాగి ఉంటాడని, వారి ప్రతిభను బాల్యంలోనే గుర్తించి ప్రోత్సహిస్తే భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. చదువుతోపాటు కళల పట్ల ఆసక్తిని పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. భావితరాల కళా వారసులను తయారు చేస్తున్న జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ వేడుకల్లో వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకులు, కళాకారులు ముఖ్య అతిథి ఈగ మల్లేశంను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేబీ కల్చరల్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాహకులు జడల శివ, జడల హరిత, గట్టు మహేష్ బాబు, అనిత రెడ్డి, పెద్ది అజయ్ కుమార్, వ్యాఖ్యాత, గాయకుడు జనగాం రాము, గాయకుడు చంద్రశేఖర్, కరిమిల్ల సంపత్ రావు, గుడికందుల సంపత్ కుమార్, రోజారాణి, సూర్య ప్రకాష్, తను సాయి, కూర రాము, చందన, బిక్షపతి, తిప్పల జోష్నా తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

తొలిరోజు సర్పంచ్ స్థానాలకు 55, వార్డు సభ్యుల స్థానాలకు 215 నామినేషన్లు

రాజమహేంద్రవరం, నవంబర్ 15, (జై బీజేమ్ న్యూస్)



తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. రాజమహేంద్రవరం, కొవ్వూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీలకు సంబంధించి తొలిరోజు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. తొలిరోజు జిల్లావ్యాప్తంగా సర్పంచ్ పదవులకు 55 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 215 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా పంచాయతీ అధికారి వీ. శాంతామణి తెలిపారు. మండలాల వారీగా వివరాలు పరిశీలిస్తే.. రాజమహేంద్రవరం గ్రామీణ మండలంలో సర్పంచ్ స్థానాలకు 8, వార్డు సభ్యుల స్థానాలకు 38 నామినేషన్లు దాఖలయ్యాయి. కడియం మండలంలో సర్పంచ్ స్థానాలకు 12, వార్డు సభ్యుల స్థానాలకు 93 నామినేషన్లు అందాయి. కొవ్వూరు మండలంలో సర్పంచ్ స్థానాలకు 14, వార్డు సభ్యుల స్థానాలకు 14 నామినేషన్లు, చాగల్లు మండలంలో సర్పంచ్ స్థానాలకు 15, వార్డు సభ్యుల స్థానాలకు 36 నామినేషన్లు, తాళ్లపూడి మండలంలో సర్పంచ్ స్థానాలకు 14, వార్డు సభ్యుల స్థానాలకు 34 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత గడువులోగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్లను సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి వీ. శాంతామణి సూచించారు.

విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై సంఘటితంగా పోరాడాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు



నర్సంపేట, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

విద్యారంగంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలను నిరసిస్తూ విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేటలోని స్థానిక మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో అలవాల నరేష్ అధ్యక్షతన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నర్సంపేట డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఉపాధ్యక్షులు కె. రాజు పీడీఎస్‌యూ జెండాను ఆవిష్కరించగా, విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు అనుగుణంగా మార్చేందుకు సంస్కరణలు తీసుకొస్తున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం విద్యా కాషాయీకరణ లక్ష్యంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తే, రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. తెలంగాణలో ఇంటర్ విద్యలో ప్రైవేట్ వ్యాపారాన్ని అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం, ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయకుండా ఇంటర్ విద్యను రద్దు చేయాలని చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యారంగ నిపుణులు, మేధావులు, విద్యార్థి సంఘాలతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. దేశంలోని బాలబాలికలందరికీ ఉచిత, నాణ్యమైన, సమాన విద్య అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని, దేశవ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు కులమతాలకు అతీతంగా విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించాలని, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన లక్ష్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో పీడీఎస్‌యూ నర్సంపేట డివిజన్ నూతన కార్యవర్గాన్ని 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షులుగా ఈరెల్లి వికాస్, ఉపాధ్యక్షులుగా రజినేష్, ప్రధాన కార్యదర్శిగా కె. రాజు, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, కోశాధికారిగా రామ్ చరణ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గజేందర్, బన్నీ, చరణ్, దినేష్, సంతోష్, బైరీ రాంచరణ్, అభిషేక్, రాహుల్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ పరిరక్షణకు కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

లక్ష్మీప్రియ-శ్రీ దత్తుగౌడ్ వివాహ వేడుకలో ప్రముఖుల ఆత్మీయ కలయిక



నాగోలు జై భీమ్ న్యూస్ :-

ఆదాబ్ హైదరాబాద్ చైర్మన్ వసంత్ కుమార్ కుటుంబంలో జరిగిన శుభకార్యమైన లక్ష్మీప్రియ--శ్రీ దత్తుగౌడ్ వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆదాబ్ హైదరాబాద్ చైర్మన్ వసంత్ కుమార్, సీఈఓ ఎస్.ఎస్. రాజ్, జై భీమ్ సంస్థల ఫౌండర్ ఁ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖుల మధ్య ఆత్మీయ కలయిక చోటుచేసుకుంది. ఒకరినొకరు పలకరించుకుంటూ, ఆప్యాయంగా ముచ్చటించుకున్నారు. అనంతరం నూతన వధూవరులు లక్ష్మీప్రియ, శ్రీ దత్తుగౌడ్‌లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం నాగోలులోని శుభం కన్వెన్షన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగింది. డా. బరిగెల శివ జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్ ప్రజాదరణ పార్టీ వ్యవస్థాపకులు.

16న హనుమకొండ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డెస్క్ ఏర్పాటు
జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హన్మకొండ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 16వ తేదీ సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై ప్రతి ఒక్కరిలో బాధ్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సహకారంతో కలెక్టరేట్‌లోని సాధారణ ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పిల్లలు తమ విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల లబ్ధి తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

విద్యా "వ్యాపారం" వికృత బుద్ధి

కేయూ ఎక్సమ్ బ్రాంచ్ లో ఏం జరుగుతుంది.
ఎగ్జామ్ బ్రాంచ్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలంటున్న మేధావులు.
కేయూలో అక్రమార్కులదే హవా.
ఫలితాలను విడుదల చేయకుండా అట్టహాసంగా కాన్వకేషన్ పండుగ ఏంటి.
గోల్డ్ మెడల్స్ నిర్ణయం వెనకాల చక్రం తిప్పుతున్న అజ్ఞాత శక్తి ఎవరు.
ఎగ్జామ్ బ్రాంచ్ వెబ్సైట్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.
రహస్య సమాచారాన్ని ఏజెన్సీలకు కట్టబెట్టడం ఎంత మోసం.
మూల్యాంకణ అక్రమాలపై విచారణ జరిగెనా .
ఎగ్జామ్ బ్రాంచ్ నిధులను వ్యక్తిగతనికి వాడుకున్నది ఎవరు.!.....
వీసీ కనుసందుల్లో నడుస్తున్న అక్రమ దందా....

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :-

విద్యా వ్యాపారంతో విశ్వవిద్యాలయ విలువలను విధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదంటూ కాకతీయ విశ్వవిద్యాలయంలోని విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పరీక్షల నియంత్రణ విభాగం అత్యంత రహస్యంగాను అత్యంత గోప్యంగాను నిర్వహించబడుతుందన్న సంగతి భాహ్య ప్రపంచానికి తెలిసినదేనని దానికి పూర్తి భిన్నంగా పరీక్ష నియంత్రణ విభాగంలో జరుగుతున్న అక్రమాలను ఏ ఒక్కటి బయటపడకుండా జాగ్రత్త పడడంలో పరీక్షల నియంత్రణ విభాగ అధికారులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తున్నారని విద్యార్థి మేధావులు హెచ్చరిస్తున్నారు. ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వహణపై విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎగ్జామ్ బ్రాంచ్ కంట్రోలర్ ఆచార్య కట్ల రాజేందర్ హయాంలో నిర్వహించబడిన విధులు అన్నిటిపై సమగ్ర విచారణ జరపటంతో పాటు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి ఆర్థిక లావాదేవీలతోపాటు అధికార దుర్వినియోగానికి పాల్పడిన విధి విధానాలను పరీక్షల మూల్యాంకంలో దొర్లిన తప్పులను వెలుగులోనికి తీసుకురావాలని మేధావులు అంటున్నారు. ఎంతో రహస్యమైన సమాచారాన్ని ప్రైవేటు వెబ్సైట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి ఫలితాలను పారదర్శకంగా ప్రకటిస్తున్నామని తెలియజేయడంలో అధికారుల నిజాయితీ ఎంత గొప్పగా ఉందో స్పష్టంగా తేలిపోతుందన్నారు. పేపర్ మూల్యాంకనలో పేపర్లు దిద్దిన అధ్యాపకులకు ఐటి జిఎస్టి బిల్లులను జమ కడుతూ తక్కువ మొత్తంలో వాళ్లకు చెల్లిస్తూ జిఎస్టి బిల్లులను ఏం చేస్తున్నారంటూ ఐటీ బిల్లులను ఏం చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. రెండు సంవత్సరాల కాలం పాటు కేయూ ఎగ్జామ్ బ్రాంచ్ కి చెందిన స్ట్రాప్ ను విక్రయానికి పెట్టిన విధానంలో ఏ విధమైన నియమాలను పాటించారో "ఈ"టెండర్ ప్రోక్రుమెంట్ ఏ విధంగా నిర్వహించబడినదో పూర్తి ఆధారాలను విశ్వవిద్యాలయంలోని అన్ని వర్గాలకు తెలియపరచడం కోసం శ్వేతపత్రం రూపంలో విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ సాఫ్ట్వేర్ వ్యక్తులు ఉపయోగిస్తున్న యూజర్ ఐడి పాస్వర్డ్ ఎవరెవరి చేతులకు వెళ్తుందో ఫలితాలు ఎలా గోల్మాల్ అవుతున్నాయో వాటిని సమగ్ర విచారణ జరపాలంటూ విద్యార్థి మేధావులు డిమాండ్ చేస్తున్నారు. కాన్వకేషన్ అనగానే వందకు 110 మార్కులు వేసినా పెద్దసారు

ఎగ్జామ్ బ్రాంచ్ నిధులు మింగిన గనుడెవ్వడు త్వరలో .....



తెరమీదకి వచ్చి హడావుడి చేస్తున్న సందర్భంలో ప్రస్తుత కంట్రోలర్ కట్ల రాజేందర్ గతంలో కాన్ఫిడెన్షియల్ సెక్షన్ లో పనిచేసిన సందర్భంలో ఫార్మసీ విభాగానికి చెందిన ప్రశ్న పత్రాన్ని లీక్ చేశాడని అప్పటి కంట్రోలర్ ఆచార్య మల్లారెడ్డి దాన్ని పూర్తిస్థాయిలో విచారణ జరిపి అతనిపై నివేదిక సమర్పించడంతోపాటు అతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా ఖమ్మం పీజీ కళాశాలకు బదిలీ చేశారన్న సంగతి విశ్వవిద్యాలయం మర్చిపోకముందే అదే ఆచార్య మల్లారెడ్డి రిజిస్ట్రార్ కాగానే కట్ల రాజేందర్ ను ఎగ్జామ్ బ్రాంచ్ కంట్రోలర్ గా నియమించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని అన్నారు.

గోల్డ్ మెడల్స్ లో గందరగోళం.

విద్యార్థుల ప్రతిభను బట్టి విద్యార్థుల ర్యాంకులను బట్టి గోల్డ్ మెడల్స్ అందుకునే అవకాశాలు ఉంటున్న సందర్భంలో ప్రైవేటు ఏజెన్సీలతో ఫలితాలను తయారు చేయడం వల్ల కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటిస్తున్న గోల్డ్ మెడల్స్ కి నిజాయితీ ఎలా వర్తిస్తుందంటూ కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థి మేధావులు సూటిగా అడుగుతున్నారు. గతంలో ఫలితాలను ప్రకటించిన సందర్భంలో వాటిని తారుమారు చేసి కొంత మంది విద్యార్థులకు న్యాయబద్ధంగా రావాల్సిన గోల్డ్ మెడల్స్ ను బలవంతంగా రద్దుచేసి అధికారులు అధికార పరిపాలన దుర్వినియోగానికి పాల్పడ్డ సంగతి మర్చిపోకముందే మరోసారి కాన్వకేషన్ డే ఏర్పాటు చేయడం దానికి తోడుగా ఇప్పటివరకు గోల్డ్ మెడల్స్ పొందుకున్న విద్యార్థుల జాబితాను అధికారికంగా పత్రికా ప్రకటన రూపంలో గానీ విభాగాల నోటీసు బోర్డులలో గాని అతికించడం ద్వారా గాని,అధికార వెబ్సైట్లో కాని పొందుపరచకుండా తీవ్రమైన రహస్యాన్ని ఎందుకు ప్రదర్శిస్తున్నారంటూ విద్యార్థి మేధావులు సూటిగా నిలదీస్తున్నారు. ప్రతిభ ఆధారంగా రావలసిన గౌరవం కాస్త పైసలకు అమ్ముడుపోయే పరిస్థితి ఎదురైందని విశ్వాసనీయ మేధావి వర్గాలు విస్తుబోతున్నారు. ఇదంతా వీసీ కనుసందల్లోనే నడుస్తుందని మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఒకరిద్దరి మినహాయిస్తే కేయూ పరిపాలన అధికారులలో చాలా మట్టుకు అవినీతి అక్రమాలకు పాల్పడిన వాళ్ళే ఉన్నారంటూ మేధావులు చివాట్లు పెడుతున్నారు. ప్రభుత్వం అండ ఉందనే ఒకే ఒక నెపంతో ఇంత విచ్చలవిడి దందాను కొనసాగించడం దేనికి సూచనో వీసీ ప్రతాపరెడ్డి బహిరంగంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని మేధావులు భావిస్తున్నారు. విశ్వవిద్యాలయం ఆత్మ గౌరవాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్న అక్రమార్కుడు ఒకడు హాస్టల్స్ అధికారిగా పనిచేసిన సందర్భంలో ఇస్త్రారాకులను కూడా వదిలిపెట్టకుండా అవినీతికి పాల్పడి ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో దొంగతనంగా వార్తలు రాస్తూ పలువుని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిని జర్నలిస్టులపై పెత్తనం చేయడానికి ఏర్పాటు చేసిన వీసి తన గొప్పతనాన్ని అట్టి అక్రమార్కుని వేధింపుల రూపంలో మరొకసారి నిరూపించుకున్నాడని విద్యార్థి మేధావులు హెచ్చరిస్తున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎక్సమ్ బ్రాంచ్ నిర్వాహన పట్ల ఎన్ని ఏజెన్సీలకు ఎన్ని వెబ్సైట్లకు టెండర్లు మంజూరు చేశారో వాటికి ఎంత మొత్తం డబ్బులు చెల్లిస్తున్నారో అట్టి వివరాలన్ని ఎగ్జామ్ బ్రాంచ్ వెబ్సైట్లో పొందుపరిచి అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒకే సామాజిక వర్గానికి చెందిన కళాశాలలు పెద్ద మొత్తంలో ఉండడంతో రొటీన్ పద్ధతిలో వాళ్లకే గోల్డ్ మెడల్స్ కేటాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్న సందర్భంలో ఈ మధ్యకాలంలో నిర్వహించిన మూడు కాన్వకేషన్స్ కార్యక్రమాల పట్ల విజిలెన్స్ విచారణ నిర్వహించి అధికారులు తమ నిజాయితీని చాటుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కంట్రోలర్ కట్ల రాజేందర్ ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వహణలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను ఉపయోగించిన నిధుల ఖర్చుల పట్ల నిధుల ఆదాయం పట్ల సమగ్ర విచారణ చేపట్టాలంటూ విద్యార్థి సంఘాలు విశ్వవిద్యాలయం మేధావులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీదుగా వీసీ ప్రతాప్ రెడ్డి హాయంలో ఏమి ఏర్పడకుండా అక్రమార్కులదే హవా నడుస్తుందన్న సంగతి బహాటంగా వెలుగు చూస్తుందన్నమాట నిజం అంటూ విద్యార్థి మేధావులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఎగ్జామ్ బ్రాంచ్ విభాగం చుట్టూ పెద్ద పెద్ద గేట్లు నిర్వహించుకుని ఎవరిని లోనకు రానివ్వకుండా ఎంతో నిజాయితీని పాటిస్తున్నామంటూ హడావడి చేస్తున్న అధికారులంతా ప్రైవేట్ ఏజెన్సీల రూపంలో కేయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని బజారుణ కీడుస్తున్నారని సంగతిని మర్చిపోకూడదు. ఆరు నెలలకు ఒకసారి ఎగ్జామ్ బ్రాంచ్ స్ట్రాప్ ను అమ్ముకునే సందర్భంలో ఎగ్జామ్ బ్రాంచ్ పేపర్ల రహస్య డేటా అంతా అమ్మకానికి పోతుండగా.....ప్రైవేటు ఏజెన్సీ కి సంబంధించిన సాఫ్ట్వేర్ నిర్వాహకులు మధ్యస్థంగా ఉడాయిస్తే కాకతీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఎగ్జామ్ బ్రాంచ్ రహస్య డేటా పరిస్థితి ఏంది అంటూ కోటి ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీసు వ్యవస్థ, నిఘా విభాగ వ్యవస్థ ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నప్పటికీ 13 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న క్షేత్రస్థాయి అవినీతి అక్రమాలపై విద్యార్థుల అణిచివేతపై విద్యా సంస్థల పరిష్కారాలపై అధికార దుర్వినియోగంపై నిధుల దుర్వినియోగంపై మాత్రం శ్రద్ధ చూపించడం లేనట్లుగా ఉందంటూ విశ్వవిద్యాలయం మేధావులు భావిస్తున్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం వివరణ..

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఎగ్జామ్ బ్రాంచ్ నిర్వహణ ప్రైవేట్ ఏజెన్సీలకు కట్టబెట్టిన మాట వాస్తవమేనని ఉస్మానియా విశ్వవిద్యాలయం పాటిస్తున్న విధానాలను అనుసరిస్తూ చేయాల్సి వచ్చింది అంటూ తెలియజేశారు. ఎగ్జామ్ బ్రాంచ్ రెండు సంవత్సరాల కాలం పాటు నిర్వహించబడిన విధులలో జరిగిన అవినీతి అక్రమాలపై, ఎగ్జామ్ బ్రాంచ్ నిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగిస్తారా అనే ప్రశ్న లేవనెత్తబడగా ఎక్సమ్ బ్రాంచ్ నిర్వహణలోని ప్రతి సమస్యను వీసీ దృష్టికి తీసుకువెళ్ళి అధికార దుర్వినియోగం నిధుల దుర్వినియోగం జరిగినట్లుగా భావించాల్సి వస్తే తప్పకుండా విచారణ చేపడతామంటూ తెలియజేశారు.

లక్ష్మీప్రియ-శ్రీ దత్తుగౌడ్ వివాహ వేడుక

హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బరిగెల శివ

నాగోలు జై భీమ్ న్యూస్:-

ఆదాబ్ హైదరాబాద్ చైర్మన్ వసంత్ కుమార్ కుటుంబంలో జరిగిన శుభకార్యం ఘనంగా నిర్వహించారు. ఆయన తమ్ముడి కుమార్తె లక్ష్మీప్రియ వివాహం శ్రీ దత్తుగౌడ్‌తో ఆదివారం (నవంబర్ 15) నాగోలులోని శుభం కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు లక్ష్మీప్రియ, శ్రీ దత్తుగౌడ్‌లకు పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దంపతులను ఆశీర్వదిస్తూ వారి వైవాహిక జీవితం ప్రేమానురాగాలు, పరస్పర అవగాహన, అన్యోన్యత, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. అలాగే నూతన దంపతులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో కలకాలం సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్. రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదాబ్ హైదరాబాద్ చైర్మన్ వసంత్ కుమార్ కుటుంబ సభ్యులకు డాక్టర్ బరిగెల శివ ప్రత్యేకంగా వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



వరంగల్‌లో ఆపరేషన్ చబుత్రా.. 88 వాహనాలు సీజ్





మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 28 కేసులు నమోదు


వరంగల్, నవంబర్ 15 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ లక్ష్యంగా మట్వాడ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ ఆదేశాల మేరకు, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత పర్యవేక్షణలో శనివారం రాత్రి ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో పోలీసులు ఎనిమిది బృందాలుగా ఏర్పడి రంగంపేట, ఆటోనగర్, రామన్నపేట, మండి బజార్, రైల్వే స్టేషన్, కూరగాయల మార్కెట్, గిర్మాజిపేట, లక్ష్మీపురం, బస్‌స్టాండ్, వెంకట్రామ్ జంక్షన్, చార్‌బౌలి, నిజాంపురం, ఎల్.బి.నగర్, శాంతినగర్, కాశీబుగ్గ, తిలక్ రోడ్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చర్యలు, అనుమానితుల తనిఖీలు చేపట్టారు. మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన వాహన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 9 కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కింద 16 కేసులు, ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌కు సంబంధించి 3 ఈ-పెట్టి కేసులు నమోదు చేశారు. రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి సుమారు రూ.10 వేల విలువైన మద్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు రౌడీషీటర్లు, ఏడుగురు అనుమానితులను తనిఖీ చేశారు. ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ఈ-పెట్టి ఉల్లంఘనలకు సంబంధించి 30 కేసులు, డ్రంకెన్ డ్రైవ్ కింద 12 కేసులు నమోదు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై 5 కేసులు నమోదు చేసి, మొత్తం 56 వాహనాలను పోలీస్ స్టేషన్‌లో డిపైన్ చేశారు. నలుగురు రౌడీషీటర్లు, ఐదుగురు అనుమానితులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ ధార కవిత మాట్లాడుతూ భవిష్యత్తులో ఆపరేషన్ చబుత్రా తరహా తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం తాగి వాహనాలు నడపడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్వాడ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్, ట్రాన్స్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు రాజగోపాల్, క్రాంతికుమార్, క్యూ.ఆర్.టి. సిబ్బంది, ఇంతేజార్‌గంజ్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల సిబ్బంది కలిపి సుమారు 50 మంది పాల్గొన్నారు.

నవంబర్ 16న పీజీఆర్ఎస్ రద్దు

డిసెంబర్ 2 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు
ఫిర్యాదుల నమోదు కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్, వాట్సాప్ గవర్నెన్స్ సేవలు





రాజమహేంద్రవరం, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

తూర్పుగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మూడు విడతల్లో జరగనున్న నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని వెల్లడించారు. పీజీఆర్ఎస్ కౌంటర్ అందుబాటులో లేని సమయంలో ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా 95523 00009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ప్రజలు సమీపంలోని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్, వాట్సాప్ ఆధారిత అభిప్రాయ సేకరణ విధానాలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఫిర్యాదు పరిష్కారమైన వెంటనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని వివరించారు. అన్ని గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో క్యూఆర్ కోడ్‌లను ప్రముఖంగా ప్రదర్శించాలని, పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయాలు తెలియజేయడం పూర్తిగా స్వచ్ఛందమని, ప్రజలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వారి నిజమైన అభిప్రాయాలను స్వీకరించాలని అధికారులకు సూచించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్‌కు ఘన స్వాగతం



రాజమహేంద్రవరం, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కీర్తి చేకూరి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవి చిమలపాటి, జస్టిస్ ఎన్. జయసూర్య, జస్టిస్ టి.సి.డి. చంద్రశేఖర్‌తో పాటు పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున ఎస్పీ డి. నరసింహ కిషోర్, రాజమహేంద్రవరం కమిషనర్ రాహుల్ మీనా, సబ్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, ఇతర అధికారులు హాజరయ్యారు. అనంతరం జస్టిస్ లిసా గిల్ విమానాశ్రయం నుంచి స్థానికంగా ఏర్పాటు చేసిన అతిథి గృహానికి చేరుకున్నారు.

బాలల గోడు వినేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక వేదిక!

బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలపై ఫిర్యాదుల స్వీకరణ



వరంగల్ । నవంబర్ 15 । జై భీమ్ న్యూస్

బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా సోమవారం (నవంబర్ 16) వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో 'పిల్లల ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బాలల వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేపట్టారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలలపై హింస, నిర్లక్ష్యం, వేధింపులు తదితర సమస్యలపై బాలలు, తల్లిదండ్రులు, సంరక్షకులు నేరుగా తమ ఫిర్యాదులు, వినతులను అధికారులకు సమర్పించవచ్చు.ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్థాయితో పాటు రెవెన్యూ డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, ఆర్డీవో, మండల స్థాయిలో ఎంపీడీవోల సమన్వయంతో సంబంధిత అధికారులు పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు. బాలల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఇది మంచి అవకాశమని జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తెలిపారు. బాలలు, తల్లిదండ్రులు, సంరక్షకులు, ప్రజాప్రతినిధులు, బాలల సంక్షేమంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

విలీన ప్రాంతాలకు కార్పొరేషన్ సౌకర్యాలు కల్పించాలి

రమణయ్యపేటలో పౌర సంక్షేమ సంఘం సమావేశం



కాకినాడ, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)

కాకినాడ నగర పరిధిలో విలీనం చేసిన తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట ప్రాంతాలకు తక్షణమే కార్పొరేషన్ సౌకర్యాలు కల్పించాలని పౌర సంక్షేమ సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రాంతాల విలీనానికి సంబంధించి హైకోర్టులో దాఖలైన వ్యాజ్యాలు డిస్మిస్ అయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే సంబంధిత జీవోను అమలు చేసి గెజిట్ ప్రచురించాలని విజ్ఞప్తి చేసింది. ఆదివారం రాత్రి రమణయ్యపేట ఎఫ్ఎసీఐ కాలనీలో నిర్వహించిన స్థానిక పౌర సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. హైకోర్టు కేసుల డిస్మిస్ అనంతరం ప్రభుత్వం జీవో విడుదల చేసి, గెజిట్ ప్రచురణ ద్వారా ఆయా ప్రాంతాలను కాకినాడ కార్పొరేషన్‌కు అధికారికంగా అప్పగించాలని కోరారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 7 లక్షల జనాభా ప్రాతిపదికన ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, పౌర సేవలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ 74వ రాజ్యాంగ సవరణ కల్పించిన హక్కుల ప్రకారం పోలింగ్ కేంద్రాల పరిధిలో వార్డు కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలకు జవాబుదారీతనం, పాలనలో పారదర్శకత కల్పించాలని కోరారు. విలీన ప్రాంతాలను కార్పొరేషన్ స్వాధీనం చేసుకునే ప్రక్రియ పూర్తయ్యే వరకు సంఘం తరఫున క్రియాశీలంగా కార్యాచరణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎ. అప్పలనాయుడు, కిరణ్ బాబు, వినయ్ కుమార్, స్వామినాయుడు, భద్రరావు, హరికృష్ణ, రాజేష్, నాగరాజు మూర్తి, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
పర్వతగిరి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు





వరంగల్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)

భగవాన్ బిర్సా ముండా ఆశయాలు, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని పర్వతగిరిలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన ప్రత్యక్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఆయన సందేశాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భగవాన్ బిర్సా ముండా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి, విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల బోధనా విధానం, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర మౌలిక వసతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుమ, డీటీడీఓ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

ములుగు జిల్లాలో నేడు పిల్లల ప్రజావాణి

పిల్లల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం

ములుగు, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



ములుగు జిల్లాలో పిల్లల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నవంబర్ 16వ తేదీ సోమవారం ప్రత్యేక పిల్లల ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఈపీ ప్రేమలత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఎంపీడీవో కార్యాలయాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. పిల్లల ఆరోగ్యం, విద్య, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, రవాణా, అంగన్‌వాడీ కేంద్రాలు, పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, బాలల భద్రత, సంరక్షణ వంటి సమస్యలను ఈ కార్యక్రమంలో అధికారులకు తెలియజేయవచ్చు. తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ప్రతినిధులు తమ పరిధిలో సమస్యలు ఎదుర్కొంటున్న పిల్లలను ప్రజావాణికి తీసుకువచ్చి, వారి సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించేలా ప్రోత్సహించాలని ప్రేమలత కోరారు. పిల్లలు తమ సమస్యలపై నేరుగా వినతిపత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవసరమైన సేవలు అందేలా కృషి చేయాలని, అందరి భాగస్వామ్యంతో పిల్లల ప్రజావాణిని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

తుఫాన్ బాధితులందరికీ ప్రభుత్వ సాయం అందించాలి

సచివాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలి
పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్



కాకినాడ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

కాకినాడ సిటీ, రూరల్ ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా నష్టపోయిన అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం సక్రమంగా అందడం లేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన వారికి, వారికి అనుకూలంగా ఉన్న కొందరికే సహాయం అందుతోందని, సామాన్య బాధితులను విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. వరద ముంపునకు గురైన కుటుంబాలకు 25 కిలోల బియ్యం, మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోల బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, చక్కెర పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.10 వేల ఆర్థిక సహాయం, పంటలు, పడవలు, వలలు కోల్పోయిన వారికి ప్రకటించిన పరిహారం కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందడం లేదని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం స్పందించి తుఫాన్ బాధితులందరికీ ప్రభుత్వ సహాయం నేరుగా అందేలా చర్యలు తీసుకోవాలని రమణరాజు డిమాండ్ చేశారు. ప్రతి వార్డు, గ్రామ సచివాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని కోరారు.

గ్రంథాలయ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు

లైబ్రరీ సైన్స్ విద్యార్థులు కంప్యూటర్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి : ప్రొఫెసర్ బి. సురేష్ లాల్

కేయూ క్యాంపస్ । నవంబర్ 15 । జై భీమ్ న్యూస్



గ్రంథాలయ శాస్త్రం (లైబ్రరీ సైన్స్) కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వివిధ రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సురేష్ లాల్ అన్నారు. విద్యార్థులు అకాడమిక్ పరిజ్ఞానంతో పాటు ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా కంప్యూటర్, కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం లో నిర్వహించిన బిఎల్ఐఎస్ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైబ్రరీ సైన్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు.విద్యార్థులు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేందుకు వీలుగా పరీక్షలను త్వరితగతిన నిర్వహించి, ఫలితాలను సకాలంలో ప్రకటించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షలు, ఫలితాల ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అంజయ్య, కృష్ణమాచార్య, ఇంద్రసేనారెడ్డి, నిరంజన్, జగదీష్, కిషోర్, రవిచందర్ రావుతో పాటు విద్యార్థులు శంకర్ నాయక్, అఖిల, అక్బర్, సౌమ్య, మౌనిక, రాజు, సిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి





ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రెండో సాధారణ ఎన్నికలు--2026లో భాగంగా జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు, అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ విధానం, రికార్డుల నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకత, నిష్పక్షపాతానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కాకినాడ రూరల్ ఎంపీడీవో పి. సతీష్, డిప్యూటీ ఎంపీడీవో ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు, కొవ్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కేయూ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేయూతనివ్వాలి





విశ్వవిద్యాలయ ప్రగతిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం కీలకం
రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

కేయూ క్యాంపస్, నవంబర్ 15 (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలంటే పూర్వ విద్యార్థుల అనుభవం, సహకారం, సూచనలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా నవంబర్ 15న సెనేట్ హాల్‌లో 1978--1980 విద్యా సంవత్సరంలో పీజీ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బోటనీ, కెమిస్ట్రీ, కామర్స్, ఎకనామిక్స్, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తెలుగు, జువాలజీ తదితర విభాగాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ, 1976లో స్థాపించబడిన కాకతీయ విశ్వవిద్యాలయం అనేక విభాగాలు, కళాశాలలు, నూతన కోర్సులతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు విద్యాసేవలను విస్తరించి తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగిందన్నారు. తొలి ఉపకులపతి ఆచార్య కె. వెంకట్రామయ్య నుంచి ప్రస్తుత ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి వరకు పలువురు అందించిన సేవలు విశ్వవిద్యాలయ ప్రగతిలో కీలకమని గుర్తుచేశారు.తక్కువ సమయంలోనే పూర్వ విద్యార్థుల వివరాలు, సంప్రదింపు నంబర్లు సేకరించి అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. తొలి ఉపకులపతి ఆచార్య కె. వెంకట్రామయ్య గొప్ప మేధావి, సమర్థవంతమైన పరిపాలనాదక్షుడు, దార్శనికుడని కొనియాడారు. ఆయన హయాంలో నిర్మించిన భవనాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అప్పటి విద్యార్థి ఉద్యమాలు, నాటి విద్యా వాతావరణాన్ని పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి అధ్యాపకులు అందించిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహమే తమ జీవితాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి పునాదిగా నిలిచిందని పేర్కొన్నారు. హక్కుల సాధనతో పాటు సామాజిక బాధ్యతలను గుర్తించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గురువులు నేర్పిన విలువలను గుర్తుచేసుకున్నారు. అనంతరం తాము చదువుకున్న విభాగాలను సందర్శించి, పూర్వ అధ్యాపకులు, సహచర విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమానికి ఆచార్య వి. రవీందర్ అధ్యక్షత వహించగా, డాక్టర్ నర్సయ్య, డాక్టర్ సామయ్య, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ పరమకుశం, డాక్టర్ భాస్కర్, డాక్టర్ గంగాధర్ రాజు, డాక్టర్ మనోహర్, డాక్టర్ నరేందర్, డాక్టర్ రవీంద్రచారి, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపకులపతి ఆచార్య విద్యావతి, మాజీ రిజిస్ట్రార్లు ఆచార్య పురుషోత్తం రావు, ఆచార్య జగన్నాథస్వామి, ఆచార్య సాయిలు, ఆచార్య ఎస్.ఎం. రెడ్డి, ప్రొఫెసర్ ఎం. కృష్ణయ్య, ప్రొఫెసర్ ఎన్. విజయ తదితరులు హాజరయ్యారు.

50వ వార్డు సీపీఎం అభ్యర్థిగా ధనాల ధనలక్ష్మి నామినేషన్

నామినేషన్ దాఖలు చేసిన ధనలక్ష్మికి మద్దతు తెలిపిన సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్

కాకినాడ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50వ వార్డు నుంచి సీపీఎం పార్టీ అభ్యర్థిగా ధనాల ధనలక్ష్మి ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు జి. బేబీ రాణి, పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవుల సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాలను తగ్గించాలని పార్టీ పోరాడుతోందని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీ సీపీఎం అని పేర్కొన్నారు. 50వ వార్డు నుంచి ధనాల ధనలక్ష్మిని అభ్యర్థిగా నిలబెట్టినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 50వ వార్డు ఓటర్లు సీపీఎం అభ్యర్థి ధనాల ధనలక్ష్మికి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కాకినాడ నగర కమిటీ సభ్యులు కె. నాగజ్యోతి, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, భూలక్ష్మి, ఎం. ప్రసాద్, సత్యం, సూర్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణకు బిర్సా ముండా చేసిన పోరాటం చిరస్మరణీయం





ఆయన త్యాగాలు, ఆశయాలు యువతకు నిత్య స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)

గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జన్‌జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా ఆదివారం కాకినాడ జిల్లా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని కలెక్టర్, గిరిజన సంక్షేమ అధికారులు, విద్యార్థులు వర్చువల్ విధానంలో వీక్షించారు. బిర్సా ముండా గిరిజనుల భూములు, అటవీ సంపద, సంప్రదాయ హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలకులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని కలెక్టర్ గుర్తుచేశారు. 1899--1900 మధ్య ఆయన నాయకత్వంలో జరిగిన ఉల్గులాన్ (మహా తిరుగుబాటు) గిరిజన హక్కుల పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు. కేవలం 25 ఏళ్ల వయస్సులోనే ఆయన మరణించినప్పటికీ, చేసిన పోరాటం, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. బిర్సా ముండా జన్మదినమైన నవంబర్ 15ను కేంద్ర ప్రభుత్వం 2021 నుంచి జన్‌జాతీయ గౌరవ దివస్‌గా నిర్వహిస్తోందని తెలిపారు. గిరిజనుల విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు, అటవీ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిక అధికారి నయనాల నాగ మల్లేశ్వరరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు సత్యనారాయణ, మురళీకృష్ణ, పి. హేమకుమారి, వీరమణి, ఎన్ఐసీ ప్రతినిధి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, పోస్ట్ మెట్రిక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం యువత ఐక్యంగా పోరాడాలి

డిసెంబర్ 7న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి పిలుపు

హన్మకొండ, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



భారతదేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం విద్యార్థులు, యువత ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రస్తుతం భారతదేశం కీలకమైన రాజకీయ, సామాజిక పరిస్థితులను ఎదుర్కొంటోందని, ఒకవైపు మతతత్వం, మత విద్వేషం, హింస, నిరంకుశత్వం, సమాజాన్ని విభజించే రాజకీయాలు కొనసాగుతుండగా, మరోవైపు ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ప్రేమ, సోదరభావం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య శక్తులు పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ పార్టీల మధ్య పోరాటం కాదని, దేశ రాజ్యాంగ స్వరూపం, ప్రజాస్వామ్య భవిష్యత్తు, జాతీయ సమైక్యతను కాపాడుకునే సైద్ధాంతిక పోరాటమని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు, యువత, కార్మికులు ప్రజాస్వామ్యం, ఉపాధి, ప్రజా సంక్షేమం, ప్రాథమిక హక్కుల కోసం ఉద్యమిస్తున్నారని తెలిపారు. ప్రజలు సంఘటితమై ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడితే ఎలాంటి రాజకీయ మార్పులైనా సాధ్యమవుతాయని అంతర్జాతీయ పరిణామాలు తెలియజేస్తున్నాయని అన్నారు. సైద్ధాంతిక స్పష్టత, ప్రజా ఐక్యత, నిరంతర పోరాటం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మతం, కులం, భాష, ప్రాంతం అనే భేదాలు లేకుండా సమాన హక్కులు కల్పించిందని, అయితే నేడు ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత, ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, భావప్రకటనా స్వేచ్ఛ, మత సామరస్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, అనుమానాలపై నిష్పక్షపాత విచారణ జరగాలని, ఎన్నికల సంఘంతో పాటు అన్ని రాజ్యాంగ సంస్థలపై ప్రజల విశ్వాసం నిలబెట్టాలని కోరారు. భారతదేశ యువత దేశానికి అతిపెద్ద ఆశాకిరణమని, నేడు యువత నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల కొరత, ధరల పెరుగుదల, విద్యాసంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న విద్యా ఫీజులు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. యువతను మతం, కులం, ప్రాంతం పేరుతో విభజించకుండా విద్య, ఉపాధి, శాస్త్రీయ ఆలోచన, రాజ్యాంగ విలువల ఆధారంగా ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఇండియా కూటమి కేవలం ఎన్నికల పొత్తులకే పరిమితం కాకుండా ప్రజలకు స్పష్టమైన ప్రత్యామ్నాయాన్ని అందించాలని సూచించారు. కాంగ్రెస్, వామపక్ష పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, సామాజిక న్యాయ ఉద్యమాలు, ఇతర ప్రజాస్వామ్య శక్తులు రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి పోరాట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ, నిరుద్యోగ నిర్మూలన, ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థ బలోపేతం, రైతులు, కార్మికుల హక్కుల పరిరక్షణ, ధరల నియంత్రణ, మహిళలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలకు సామాజిక న్యాయం వంటి అంశాలను ఉమ్మడి కార్యాచరణలో చేర్చాలని కోరారు. దేశ ఆర్థికాభివృద్ధి ఫలాలు సామాన్య ప్రజలకు అందాలని, కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వకూడదని పేర్కొన్నారు. దేశాభివృద్ధిని కేవలం స్థూల దేశీయోత్పత్తి గణాంకాలతో అంచనా వేయలేమని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, వైద్యం, యువతకు ఉపాధి, రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు గౌరవప్రదమైన జీవితం లభించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. మతతత్వం, వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గొంతెత్తాలని అన్నారు. అన్యాయం జరుగుతున్నప్పుడు మౌనంగా ఉండటం కూడా సమాజానికి ప్రమాదకరమని, ఒక వర్గం హక్కులను కాలరాస్తే భవిష్యత్తులో మరో వర్గం హక్కులు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. దేశంలోని అన్ని మతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన ప్రజలు ఐక్యతతో జీవించే సంప్రదాయాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో 2026 డిసెంబర్ 7న అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించనున్న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను జాతీయ స్థాయిలో వినిపించాలని కోరారు. ప్రతి యువకుడికి గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు తగిన ఉపకార వేతనాలు అందించాలని, యువత ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని కోరారు. మతతత్వం, మత విద్వేషం, సామాజిక విభజన రాజకీయాలకు ముగింపు పలకాలని, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల హక్కులకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. దేశం ముందు ఉన్న ప్రధాన ప్రశ్న ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తుందనేది కాదని, భారతదేశ భవిష్యత్తు ఏ భావజాలంతో ముందుకు సాగుతుందనేదే ముఖ్యమని అన్నారు. రాజ్యాంగ ఆధిపత్యం, సమాన హక్కులు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థ, రైతులు, కార్మికులకు న్యాయం, అన్ని మతాల ప్రజల మధ్య శాంతి, సోదరభావం కలిగిన భారతదేశ నిర్మాణం కోసం ప్రజాస్వామ్య శక్తులన్నీ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయ పరిణతి, సైద్ధాంతిక స్పష్టత, పరస్పర గౌరవం, పట్టుదల, విస్తృత ప్రజా ఐక్యత అవసరమని తెలిపారు. ప్రజా సమస్యలను రాజకీయ పోరాటాలకు కేంద్రబిందువుగా మార్చి విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు, అభ్యుదయ మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ద్వేషం వద్దు ప్రేమ కావాలి, మతతత్వం వద్దు సోదరభావం కావాలి, ప్రైవేటీకరణ వద్దు ప్రజా సంక్షేమం కావాలి, నిరుద్యోగం వద్దు ఉపాధి కావాలి, నిరంకుశత్వం వద్దు ప్రజాస్వామ్యం కావాలి అనే నినాదాలతో రాజ్యాంగాన్ని కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, సమానత్వం, సామాజిక న్యాయంతో కూడిన భారతదేశ నిర్మాణం కోసం డిసెంబర్ 7న నిర్వహించనున్న పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి విజ్ఞప్తి చేశారు.

హుస్నాబాద్‌లో రేపటి నుంచి దివ్యాంగులు, వృద్ధులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, నవంబర్ 15(జై భీమ్ న్యూస్)



హుస్నాబాద్ నియోజకవర్గంలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు అందించేందుకు నవంబర్ 16 నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలు, హుస్నాబాద్ పురపాలక సంఘం పరిధిలో కేంద్ర ప్రభుత్వ దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ పథకం కింద భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దివ్యాంగులు, వృద్ధులు ఇతరులపై ఆధారపడకుండా ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవంతో స్వతంత్రంగా జీవించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ ఉపకరణాలు అందించడమే తమ సంకల్పమని పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో మోటారు సహాయంతో నడిచే మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, కృత్రిమ అవయవాలు, నడక కర్రలు, కళ్లద్దాలు, నడకకు ఉపయోగపడే సహాయక పరికరాలను ఉచితంగా అందించనున్నారు. ఎనభై శాతానికి పైగా వైకల్యం ఉన్న అర్హులైన దివ్యాంగులకు విద్యుత్‌తో నడిచే మూడు చక్రాల వాహనాలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నవంబర్ 16న సైదాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ప్రాంగణంలో, 17న ఎల్కతుర్తి మండలంలోని ఎస్.ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో, 18న అక్కన్నపేట మండలంలోని రైతు బజారు లేదా ఉన్నత పాఠశాలలో, 20న కోహెడ మండలంలోని లక్ష్మీ గార్డెన్‌లో, 21న చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూరులోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో, 25న హుస్నాబాద్ గ్రామీణ ప్రాంతంలో, 26న హుస్నాబాద్ పట్టణంలో, 27న భీమదేవరపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిబిరాలు నిర్వహించనున్నారు. అన్ని శిబిరాలు ఉదయం పది గంటలకు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాల్లోని అర్హులైన దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి శిబిరాలకు హాజరయ్యేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వ సహాయం అందేలా ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్క దివ్యాంగుడు, వృద్ధుడు సహాయం అందక ఇబ్బంది పడకూడదని, ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన స్వతంత్ర జీవితాన్ని గడిపేలా అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

ప్రజల సొమ్ముకు లెక్కేదీ..? బల్దియా ఆదాయం ఎటు పోతోంది?

పన్నుల వసూళ్ల నుంచి మున్సిపల్ దుకాణాల అద్దెల వరకు.. ప్రతి రూపాయిపై ఆడిట్ జరగాలి!
గత ఐదేళ్ల రెవెన్యూ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలి

వరంగల్ । నవంబర్ 15 । జై భీమ్ న్యూస్ ప్రత్యేక కథనం



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రజలు చెల్లించే ఆస్తిపన్నులు, వాణిజ్య భవనాల పన్నులు, మున్సిపల్ దుకాణాలు, మార్కెట్లు, ఇతర ఆస్తుల ద్వారా వచ్చే అద్దెలు ప్రధాన ఆదాయ వనరులు. నగర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ప్రజలకు అవసరమైన సేవల నిర్వహణకు ఈ ఆదాయం కీలకం. అయితే ఈ ఆదాయ వనరుల నుంచి ఎంత మొత్తం వసూలవుతోంది, ఎంత మొత్తం బల్దియా ఖజానాకు చేరుతోంది, ఎంత బకాయిగా మిగిలిపోతోందనే అంశాలపై సమగ్ర సమీక్ష అవసరం.మున్సిపల్ దుకాణాలు, మార్కెట్లు, ఇతర వాణిజ్య ఆస్తుల అద్దె వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎన్ని దుకాణాలు అద్దెకు ఇచ్చారు, వాటి ఒప్పందాల గడువు ఎంత, అద్దెలు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారా, బకాయిలు ఉంటే వాటి వసూలుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, వేలం, లీజు విధానాల్లో పారదర్శకత పాటిస్తున్నారా అనే అంశాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలి. అద్దెలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారా లేదా అన్నదీ నిర్ధారించాల్సిన అంశమే.ఆస్తిపన్నుల విభాగంలోనూ పరిశీలించాల్సిన అంశాలు అనేకం ఉన్నాయి. నివాస భవనాలను వాణిజ్య భవనాలుగా గుర్తించే విధానం, కొత్తగా నిర్మించిన భవనాలను పన్నుల పరిధిలోకి తీసుకురావడం, ఇంటి నంబర్ల మార్పులు, యాజమాన్య బదిలీలు, పన్ను మినహాయింపులు, పన్ను అంచనాల సవరణలు వంటి ప్రక్రియలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా పరిశీలించాలి. ఒకే ప్రాంతంలో ఒకే తరహా భవనాలకు పన్ను అంచనాల్లో వ్యత్యాసాలు ఉంటే వాటికి గల కారణాలను కూడా గుర్తించాలి.మరో కీలక అంశం పన్నుల వసూళ్లు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల ద్వారా వసూలైన మొత్తం, జారీ చేసిన రసీదులు, బ్యాంకు ఖాతాల్లో జమ అయిన మొత్తాల మధ్య పూర్తి సమన్వయం ఉందా అనే అంశాన్ని పరిశీలించాలి. రోజువారీ వసూళ్ల వివరాలు రికార్డులతో సరిపోతున్నాయా, నగదు వసూళ్ల నుంచి ఖజానాకు చేరే వరకు ప్రతి దశలో పారదర్శకత ఉందా అనే అంశాలపై అంతర్గత తనిఖీలు నిర్వహించాలి.ఈ నేపథ్యంలో గత ఐదేళ్ల రెవెన్యూ లావాదేవీలపై సమగ్ర సమీక్ష చేపడితే వాస్తవ పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉంది. ఆస్తిపన్నుల వసూళ్లు, మున్సిపల్ ఆస్తుల అద్దెలు, బకాయిలు, ఆడిట్ అభ్యంతరాలు, బకాయిల వసూలుకు తీసుకున్న చర్యలు, శాఖాపరమైన విచారణలు, ఏసీబీ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలి. అవసరమైతే స్వతంత్ర ఆడిట్ లేదా విజిలెన్స్ స్థాయి పరిశీలన చేపట్టి, లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.బల్దియా ఆదాయం పెరగడం అంటే కేవలం పన్నులు పెంచడం మాత్రమే కాదు. ఇప్పటికే ఉన్న ఆదాయ వనరుల నుంచి రావాల్సిన ప్రతి రూపాయి సక్రమంగా వసూలై, ప్రభుత్వ ఖజానాకు చేరేలా చూడటం కూడా అంతే ముఖ్యం. ప్రజలు చెల్లించే పన్నులకు పారదర్శకమైన లెక్కలు ఉండాలి. మున్సిపల్ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయం ప్రజా ప్రయోజనాలకు వినియోగమవుతున్నదనే నమ్మకం కలగాలి.బల్దియాకు రావాల్సిన ఆదాయం, వసూలైన మొత్తం, ఖజానాకు చేరిన మొత్తం మధ్య స్పష్టమైన లెక్కలు ఉండటం ఆర్థిక పారదర్శకతకు పునాది. ఈ వివరాలపై రికార్డుల ఆధారంగా సమీక్ష నిర్వహించి, ఆదాయ వసూళ్లలో జవాబుదారీతనాన్ని పెంపొందించడం నగరపాలక సంస్థ పరిపాలనలో కీలకంగా నిలుస్తోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి.ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.


పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని ట్రైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వామును నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వామును కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM